జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం | 3 | జూన్ | 2025 ◆ పేజీలు : 6

# రాష్ట్ర అవతరణ సంబరాల్లో సత్తా చాటిన బొమ్మనపల్లి విద్యార్థులు

- విద్యార్థులకు ప్రశంసలు కురిపించిన మంత్రి తుమ్మల

**టేకులపల్లి,జూన్02,ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ప్రాధాన్యతను వివరిస్తూ బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మరోసారి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రగతి మైదానంలో ప్రదర్శించిన సాంస్కృతి

మిగతా 6 లో...











# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 2, ప్రజాజ్యోతి:** జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలను జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా ముందుగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఉదయం 9 గంటలకు కలెక్టరేట్లో గల ఐ డి ఓ సి కార్యాలయం లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందరాన్ని స్వీకరించారు, అనంతరం కొత్తగూడెం ప్రగతి మైదానంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కొత్తగూడెం శాసనసభ్యులు సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ , జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముందుగా అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి జిల్లా ప్రజలను ఉద్దేశించి, జిల్లాలో ,రాష్ట్రంలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై తన సందేశాన్ని వినిపించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు

మిగతా 2 లో...

## ఆడపడుచులను ప్రోత్సహించడమే
# ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- ఇందిరమ్మ ఇళ్లను నాణ్యతలో పూర్తి చేస్తాం
- అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయి
- నియోజకవర్గ వ్యాప్తంగా 3500 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేత
- తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ: ఎమ్మెల్యే కోరం

**ఇల్లందు, జూన్ 2, ప్రజాజ్యోతి:** రాష్ట్రంలోని ఆడపడుచులను ప్రోత్స హించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. సోమవారం మండలంలోని బొజ్జాయి గూడెం ఎస్ఎస్ గార్డెన్ లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా

మిగతా 6 లో...



## సుదీర్ఘ పోరాటాలు.. అమరుల త్యాగాల ఫలితమే
# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం

- ఐటీడీఏ పీవో రాహుల్

**భద్రాచలం, జూన్ 2, ప్రజాజ్యోతి** :సుదీర్ఘ పోరాటాలు, ఎందరో అమరుల త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భా వమైందని, 29వ రాష్ట్రంగా తెలంగాణ 11 వసంతాలు పూర్తిచేసుకుని 12వ వసంతంలోకి అడుగుపెట్టిందని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. సోమవారం తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ఐటీడీఏలో ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌర వవందనం చేశారు. అనంతరం మాట్లాడుతూ జిల్లా ఏజెన్సీ ప్రాంతంలోని ప్రాచీన సంస్కృతి, సంప్ర దాయాలతో జీవిస్తున్న గిరిజనులు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలనే ఆశయంతో విద్య, వైద్యం, ఇంజనీరింగ్ వ్యవసాయం, మౌలిక వసతులు, సాగు, తాగునీరు, స్వయం ఉపాధి తదితర రంగాల్లో సర్వతోము ఖాభివృద్ధికి కృషి చేసే ప్రక్రియలో తనకు అవకాశం కల్పించినందుకు సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఐటీడీఏ ద్వారా గిరిజన

మిగతా 6 లో...



# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



(మొదటి పేజీ తరువాయి...)

ప్రతిబింబించేలా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. అనంతరం రవాణా శాఖ, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, పశు సంవర్ధక శాఖ, అగ్నిమాపక శాఖ , వైద్యశాఖ లు చేపడుతున్న పలు కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన శకటాలు ప్రదర్శించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. నాణ్యమైన విత్తనం – రైతన్నకు నేస్తం, విత్తు కొద్దీ పంట అనే నినాదంతో రైతులకు విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి మొదలుపెట్టారు. ఈ సందర్భంగా పలువురు రైతులకు వివిధ రకాల విత్తనాలను అందజేశారు. సమరయోధుల ను మంత్రి సన్మానించారు. వివిధ శాఖల వారు చేపడుతున్న కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ను కలెక్టర్ ,ఎస్పీ పరిశీలించారు.అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి నేటితో పదకొండు ఏళ్ళు పూర్తయ్యాయని, నేడు రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను వైభవంగా జరుపుకుంటున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు శుభాభివందనాలు తెలిపారు, స్వరాష్ట్ర సాధన పోరాటంలో అసువులు బాసిన అమర వీరులందరికీ ఘనంగా నివాళులు అర్పించుకోవడం అందరి బాధ్యత అన్నారు, ఎందరెందరో అమర వీరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం నేడు అన్ని రంగాల్లో దశదిశలా వెలుగులు నింపుతుందని దేశంలో అందరి దృష్టిని ఆకర్షిస్తోందని చెప్పుకునేందుకు గర్వ పడుతున్నానన్నారు ,ఈ సందర్భంగా అమరుల కుటుంబాలకు, ఉద్యమకారులకు,స్వరాష్ట్రసాధన పోరాటంలో పాలుపంచుకున్న చిన్నా పెద్దలందరికీ... పేరు పేరునా ప్రణామాలు తెలుపుతున్నానన్నారు, తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ – 2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు, తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ –2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించినట్టు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల జరిగిన నీతి అయోగ్ సమావేశంలో వెల్లడించారన్నారు,

### తెలంగాణ రైజింగ్-2047 కీలకాంశాలు

తెలంగాణ రైజింగ్ –2047 విజన్ లో నాలుగు కీలక అంశాలు ఉన్నాయని పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచస్థాయి ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరిపాలన లక్ష్యాలకు ప్రాధాన్యతమిస్తున్నామని ,ఈ లక్ష్యాల సాధనకు ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు చేపట్టిందన్నారు,

తెలంగాణ సమగ్రాభివృద్ధికి ఇప్పటికే వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ,గ్రీన్ ఎనర్జిపాలసీ, ఇన్ఫ్రా అండ్ ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీలను ప్రభుత్వం సిద్ధం చేసిందని, ఈ విజన్ డాక్యుమెంట్ భవిష్యత్ తెలంగాణకు ఒక భగవద్గీత. ఇది తెలంగాణ రూపురేఖలనే మార్చేస్తుందన్నారు,

### ఆడబిడ్డలకు అండదండలు

ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్ష్మి తాండవిస్తుందని, అందుకే, రాష్ట్రంలో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే వంటగ్యాస్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, ఇందిరమ్మ ఇళ్ళు వంటి పథకాలతో పాటు, సంపన్నులతో సమానంగా తెలంగాణ మహిళలతో విద్యుత్ ప్లాంట్లు కూడా ఏర్పాటు చేయించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు మహిళలు పెట్రోలు బంకుల నిర్వహణ, మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ , శిల్పారామంలో 100 ఇందిరా మహిళా శక్తి స్టాళ్ళను ప్రభుత్వం ప్రారంభించిందన్నారు, మహిళా సంఘాల ద్వారా 600 బస్సులు కొనుగోలు చేయించి, ఆర్టీసీకి అద్దెకు ఇవ్వాలని నిర్ణయించామని, ఇందులో 150 బస్సులు ఇప్పటికే అందజేయటం జరిగిందన్నారు,

### రైతులకు రుణవిముక్తి

దేశ వ్యవసాయ చరిత్రలో నిలిచిపోయేలా అధికారంలోకి వచ్చిన కేవలం ఎనిమిది నెలల కాలంలో 25 లక్షల 35 వేల 964 మంది రైతులను రుణ విముక్తులను చేయడం జరిగిందనీ 20,617 కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని, రైతుకు పెట్టుబడి సాయం పెంచి, రైతుభరోసా పథకం కింద ఎకరానికి 12,000



రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని, రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తూ, ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతు ఖాతాలో నగదు జమచేయడం జరుగుతుందన్నారు, గత ఏడాది 2.90 కోట్ల టన్నుల ధాన్యం పండించి తెలంగాణ రైతులు దేశానికే ఆదర్శంగా నిలిచారని, అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 10 వేల రూపాయలు పరిహారం ఇస్తున్నామన్నారు, సన్నధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్నామని, భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయటం

### నిరుపేదలకు సన్నబియ్యం

పేదల ఆకలి తీర్చటంతోపాటు, వారు ఆత్మగౌరవంతో జీవించేందుకు ఇందిరమ్మ ఇళ్ళు, సన్నబియ్యం పథకాలను అమలు చేస్తున్నామన్నారు,

### ఎస్సీవర్గీకరణతో సామాజిక న్యాయం:

సంక్షేమంతోపాటు సామాజికన్యాయంలో సయితం తెలంగాణ దేశానికి దిశానిర్దేశం చేస్తోంది. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ.

పారదర్శకంగా కులగణన నిర్వహించి , బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందన్నారు,

### యువతకు ఉపాధి, ఉద్యోగాలు

ఈ రాష్ట్ర యువతే ప్రజా ప్రభుత్వ నిజమైన నిర్మాతలని, వారి భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ, యువత ఉపాధి, ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని, మొదటి ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీచేసింది. 3 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించి, ప్రయివేటు రంగంలో లక్ష ఉద్యోగాలు సృష్టిస్తున్నామన్నారు, రాజీవ్ అభయ హస్తం పథకం కింద సివిల్స్ చదివే వారికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని, తెలంగాణను ట్రిలియన్ డాలర్ ఎకానమీ స్టేట్ గా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పుకు శ్రీకారం చుట్టామని 25 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ళ నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. 58 పాఠశాలల నిర్మాణం చేపట్టామన్నారు, పాఠశాలల అభివృద్ధికి విద్యాకమీషన్ ఏర్పాటుచేశాం.

### ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం

రాష్ట్రంలో నిరుపేదలకు నియోజక వర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం.రాష్ట్రంలో 4లక్షల 50 వేల ఇందిరమ్మ ఇల్ల నిర్మాణం లక్ష్యం మనీ,

రాష్ట్రంలో ఇప్పటికే గృహనిర్మాణాల ప్రారంభించామని, నిర్మాణ దశలను బట్టి లబ్దిదారుల pఖాతాలలో నగదు జమ.సంచులకు ఇందిరమ్మ ఇళ్ళు గిరిజన ప్రాంతాలలోని చెంచులకు 10వేల గృహాలు కేటాయించామన్నారుగిరిజనుల భూములకు సాగునీరు, విద్యుత్ సదుపాయానికి “ఇందిర సౌర గిరి జల వికాసం” కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు

### హైదరాబాద్ కు అంతర్జాతీయ హంగులు

హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయని, మెట్రో విస్తరణకు శ్రీకారం చుట్టామని, జీ.హెచ్.ఎం.సి లో కంటోన్మెంట్ విలీనం చేయాలన్న ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చా మన్నారు, ఫ్యూచర్ సిటీ పేరుతో 30 వేల ఎకరాలలో సరికొత్త నగర నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు,

### అభివృద్ధి ప్రణాళికలో రాష్ట్రాన్ని మూడు జోన్లుగా వర్గీకరించాం

అవుటర్ రింగ్ రోడ్డు లోపల నగరాన్ని కోర్ అర్బన్ తెలంగాణ గా, ఔటర్ రింగ్ రోడ్డు – ప్రతిపాదిత రీజినల్ రింగ్ రోడ్డు మధ్య ప్రాంతాన్ని అర్బన్ తెలంగాణ గా, రీజినల్ రింగ్ రోడ్డు ఆవల ప్రాంతాన్ని రూరల్ తెలంగాణ గా నిర్ణయించామని,

వరంగల్ విమానాశ్రయాన్ని సాధించడం జరిగిందన్నారు, విశ్వ వేదికపై తెలంగాణతెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ వేదికపై ఆవిష్కరించడంలో విజయం సాధించడం అమెరికా, దక్షిణ కొరియా, సింగపూర్, దావోస్, జపాన్ దేశాలలో పర్యటించి బారీగా పెట్టుబడులు సాధించామన్నారు,

### హైదరాబాద్ వేదికగా పలు గ్లోబల్ ఈవెంట్లు నిర్వహించాం.

AI గ్లోబల్ సమ్మిట్, బయో ఏషియా సదస్సు, ప్రపంచ సుందరి పోటీలను విజయవంతంగా నిర్వహించామని, తెలంగాణ రైసింగ్ 2047 నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను అన్ని



రంగాల్లో అగ్రస్థానంలో నిలుపుటకు పలు అభివృద్ధి కార్యక్రమాలుకు నాంది పలుకుతున్నా మన్నారు,

### నీటిపారుదల శాఖ

సీతారామ ఎత్తిపోతల పథకం ప్రధాన కాలువ పనులు పూర్తి అయ్యి 3 పంప్ హౌసులు ప్రారభించండం జరిగిందని, ప్రధాన కాలువ నుండి ఏన్కూర్ లింక్ కెనాల్ ద్వారా నీటి విడుదల ,ఉప ప్రధాన కాలువ పనుల టెండర్లు జరుగుతున్నాయని, ఈ ప్రాజెక్ట్ ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1,57,574 ఎకరముల కొత్త ఆయకట్టుకు , చిన్న నీటి తరహా చెరువుల క్రింద గల 42,935 ఎకరముల స్థిరీకరించుటకు ప్రతిపాదించ బడిందన్నారు, సీతమ్మ సాగర్ బహుళార్ధక సాధక ప్రాజెక్ట్ కొరకు 3123 ఎకరములు భూసేకరణ పూర్తి అయిందని, మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టుల ద్వారా (పెద్దవాగు, తాలిపేరు, కిన్నెరసాని) 37,060 ఎకరములకు, 2354 చిన్న తరహా నీటిపారుదల వనరులు కలవు వీటి యొక్క ఆయకట్టు 129058 నీటి పారుదల వసతి కల్పించబడుతుందన్నారు, రహదారులు , భవనముల శాఖ గత ఆర్థిక సంవత్సరంలో 415 కోట్ల రూపాయలతో 108 రహదారుల పనులు చేపట్టగా అందులో 75 పనులు పూర్తికాగా 33 పనులు పురోగతిలో ఉన్నాయని, జిల్లాలో మారుమూల ఉన్న గ్రామీణ ప్రాంతముల అంతర్గత రహదారులు కలుపుతూ 24 రోడ్లు మరియు 18 బ్రిడ్జిలు నిర్మాణ పనులకు 195 కోట్లు మంజూరు కాగా 15 పనులు పూర్తి కాగా 37 పనులు పురోగతిలో ఉన్నాయన్నారు,

### జాతీయ రహదారులు, రైల్వే లైన్లు , విమానాశ్రయ ఏర్పాటు

జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపేందుకు,పటిష్టమైన రవాణా వ్యవస్థ రూపొందించేందుకు గాను కొత్తగూడెం నుండి జగ్గయ్యపేట , భద్రాచలం నుండి కాలేశ్వరం వరకు జాతీయ రహదారులు నిర్మాణ పనులు మంజూరు దశలో ఉన్నాయని, పాండురంగాపురం నుండి మల్కాన్ గిరి వరకు రైల్వే లైన్ నిర్మాణ పనులు మంజూరు కావడం జరిగిందని, దీనిలో భాగంగా మొదటి దశలో పాండురంగాపురం నుండి సారపాక వరకు రైల్వే లైన్ పనులను పూర్తి చేయాలని కోరడం జరిగిందన్నారు, కొత్తగూడెంలో విమానాశ్రయ నిర్మాణానికి ఆమోదం కొరకు ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నాయి అన్నారు,

### విద్యుత్ శాఖ ప్రజలకు నాణ్యమైన నిరంతర విద్యుత్ అందించడమే లక్ష్యంగా

జిల్లాలో 38.5కోట్ల నిధులతో 33/11 కె.వి 13 విద్యుత్ ఉపకేంద్రాలు , 3.67 కోట్ల రూపాయలతో కొత్తగా ఐదు 33 కెవి విద్యుత్ ఉప కేంద్రాల నిర్మాణ పనులు పూర్తి చేసుకొని వినియోగంలోనికి తీసుకురావడం జరిగిందన్నారు, 21.5 కోట్ల రూపాయలతో 33 కెవి 20 ఇంటర్ లింక్ లైన్లో పనులు చేపట్టగా అందులో నాలుగు లైన్లో పనులు పూర్తయి వినియోగంలోకి రావడం జరిగిందన్నారు, మిగిలిన లైన్ల పనులు పురోగతిలో ఉన్నాయని,

### ఎర్త్ సైన్స్ యూనివర్సిటీకి ఆమోదం :

జిల్లా ఖ్యాతి ప్రపంచ వ్యాప్తంగా మారుమోగేలా దేశంలోనే మొట్టమొదటి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపనకు ఆమోదం లభించి నిర్మాణానికి అడుగులు పడుతున్నాయన్నారు భూ భారతి చట్టం 2025 రైతులకు మేలు జరిగే విధంగా, ఉన్న ఇబ్బందులు పరిష్కారం చేసేలా భూ భారతి చట్టం అమలులోకి తీసుకురావడం జరిగిందని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాల్లో అవగాహనా కల్పి, ఒక్క మండలంలో పైలట్ నిర్వహించి, రేపటి నుండి 20 జూన్ వరకు అన్ని మండలాల్లో గ్రామం వారీగా రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు, మారుమూల గ్రామాలు, నిరుపేదలు నివసిస్తున్న ఈ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో, నేరాలు నిరోధించడంలో, రహదారుల ప్రమాదాల నివారణలో, మత్తు పదార్థాల , సైబర్ నేరాల నియంత్రణ కొరకు కృషి చేస్తున్న పోలీస్ యంత్రాంగానికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి విజయవంతం చేస్తున్న అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు తెలిపారు, జిల్లాను అన్ని రంగాలలో మొదటి స్థానంలో నిలుపుటలో ప్రజలు, ఉద్యోగులు, ప్రతి ఒక్కరు పనిచేయాలనీ కోరారు , ఈ వేడుకల్లో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు, తాసిల్దార్ పుల్లయ్య, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థులు , ప్రజలు పాల్గొన్నారు

## త్రివేణి పాఠశాల ప్రాంగణంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**లక్ష్మీదేవి పల్లి, జూన్ 02 ప్రజాజ్యోతి :** స్థానిక లక్ష్మీదేవి పల్లిలో గల త్రివేణి పాఠశాలల ప్రాంగణంలో 12వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ గత 11 సంవత్సరాలలో అభివృద్ధి పథం లో సాగుతున్న తెలంగాణ మరెన్నో అభివృద్ధి ఫలాలను, ప్రజల ఆకాంక్ష లను నెరవేర్చాలని ఆకాంక్షిం చారు. త్రివేణి పాఠశాల డైరెక్టర్ జి.జగదీష్, సి.ఆర్.ఓ మురళీకృష్ణ ,ప్రిన్సి పల్స్ శ్రీనివాస్ సింగ్, రామ్మూర్తి, సౌజన్య, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఇల్లందు, జూన్ 2 ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఇల్లందులో ఘనంగా నిర్వహించారు. ఇల్లందు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో టి న్యూస్ రిపోర్టర్ చాగర్ల సంతోష్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, ఐజెయు జాతీయ కౌన్సిల్ సభ్యుడు గుర్రం రాజేష్ మాట్లాడుతూ ఎంతోమంది అమరుల త్యాగాల వల్ల తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో జర్నలిస్టులో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో ఉన్న ఆర్టికల్ 3 ప్రకారం రాష్ట్రం ఆవిర్భవించడానికి మార్గం సులభమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సరికొండ ప్రసాద్, కొత్త వెంకటేశ్వర్లు, శనిగారపు రాజేష్, బత్తుల రాధాకృష్ణ, డానియల్, మాటేటి మధుబాబు, గంట మహేందర్ రెడ్డి, నందు, శివ, తాడురి శేఖర్, విజ్ఞాన్, వీరన్న, రాజేష్, సురేంద్రబాబు, కల్లేపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**భద్రాచలం, జూన్ 2, ప్రజాజ్యోతి :** భద్రాచలం అంబేద్కర్ సెంటర్ లో బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలను నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నియోజకవర్గ నాయకులు మానే రామకృష్ణతో కలిసి మాట్లాడుతూ తెలంగాణ తేవడమే కాకుండా గొప్ప రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనుడు తొలి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన ఘనత కేసీఆర్ కె దక్కుతుందన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరిగిందని, అమలుగాని హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపుతుందన్నారు. ఆవిర్భావ స్ఫూర్తితో ఇచ్చిన హామీలు అమలుచేసేంతవరకు కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వంపై పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, కో-కన్వీనర్ రేపాక పూర్ణచందర్రావు, సీనియర్ నాయకులు కోటగిరి ప్రబోద్కుమార్, కొల్లం జయప్రేమ్కుమార్, తుమ్మలపల్లి ధనేశ్వరరావు, బాసిపోయిన మోహనరావు, బత్తుల నర్సింహులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు మురాల దానియేలు ప్రదీప్, రావూరి రవికిరణ్, రాఘవులు, ఇమంది నాగేశ్వరరావు, పెరుమాళ్ల అవినాష్, అడ్వకేట్ రామాంస, కొలిపాక శివ, మహిళా నాయకులు కావూరి సీతామహాలక్ష్మి, రవికుమారి, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణిలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు









**ఇల్లందు, జూన్ 2, ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇల్లందు జిఎం కార్యాలయంలో జిఎం వీసం. కృష్ణయ్య తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బొగ్గు ఉత్పత్తి రవాణా, లాభాలు, టర్నోవర్ లో అత్యద్భుత వృద్ధిని సాధించిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సింగరేణి సంస్థలో కొత్త ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగిందని, అలాగే డిపెండెంట్, కారుణ్య నియామక ప్రక్రియ ద్వారా ఉద్యోగుల వారసులకు ఉద్యోగాలు కలిపించడం జరిగిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత లాభాల బోనస్ ను భారీగా పెంచి పంపిణీ చేయడం జరుగుతుందని, గతంలో రూ. 10వేలు ఉన్న పండగ అడ్వాన్సును రూ. 25 వేలకు పెంచి అందజేయడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సింగరేణి ఉద్యోగుల పదవీ విరమణ వయసు 61 సంవత్సరాలు పెంచడం జరిగిందని, ప్రమాదవశాత్తు మృతి చెందిన ఉద్యోగికి కంపెనీ ఇచ్చే మ్యాచింగ్ గ్రాంట్ ను పది రేట్లు పెంచి చెల్లించడం జరుగుతుందన్నారు. ఉద్యోగుల సొంత ఇంటి నిర్మాణానికి రూ. 10లక్షల రుణం వరకు సింగరేణి వడ్డీ చెల్లించే పథకాన్ని విజయవంతంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. ఉద్యోగులతో పాటు వారి తల్లిదండ్రులకు కూడా సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ఉచితంగా అందజేయడం జరుగుతుందని, తెలంగాణ ఉద్యమంలో సింగరేణి ఉద్యోగుల పాత్ర చాలా కీలకమని, తెలంగాణ ఏర్పడిన తర్వాత ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ ఇంక్రిమెంట్ ను కూడా ఇస్తుందని పేర్కొన్నారు. అనంతరం జగదాంబ సెంటర్ లోని తెలంగాణ తల్లి విగ్రహానికి జిఎం పూలమాలలు వేసి నివాళులర్పించి, తెలంగాణ పరుగును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జిఎం రామస్వామి, సేవా అధ్యక్షురాలు రమ, కెఓసి పిఓ గోవిందరావు, జెకె5 ఓసీ పిఓ కృష్ణ మోహన్, ఏరియా ఇంజనీర్ ఆర్వీ నరసింహరాజు, డీజిఎం (సివిల్) రవికుమార్ , డిజిఎం (పర్సనల్) జీవీ. మోహన్‌రావు, సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి, సీనియర్ పర్సనల్ అధికారులు సుదాకర్, సాయి స్వరూప్, అజయ్ గుర్తింపు సంఘ బ్రాంచ్ సెక్రటరీ నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘ నేత బి.ప్రభాకర్, ఏరియాలోని గనులు, ఉన్నతాధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు
# ముత్తంగి అలంకరణ



**భద్రాచలం కల్చరల్ , జూన్ 2, ప్రజాజ్యోతి :** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో సోమవారం అంతరాలయంలో మూలవరులకు హైదరాబాద్కు చెందిన భక్తులు రూ.30లక్షలతో తయారుచేయించి సమర్పించిన ముత్యాలు పొదిగిన ప్రత్యేక గొడుగులను అర్చకులు స్వామివారికి ధరింపచేశారు. తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి బేడా మండపంలో నిత్యకల్యాణాన్ని నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు.

### రామయ్యకు సుదర్శన హోమం...

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో స్వామివారికి సోమవారం సుదర్శన హోమం నిర్వహించారు. ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ప్రాకార మండపంలో హోమం తదితర పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అదేవిధంగా స్వామివారికి సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామస్తులంత కలిసి రహదారి మనమ్మత్తు

- పేరుకే పంచాయతీ రహదారి మాత్రం అధ్వానం
- మారుమూల గిరిజన ప్రాంతమైన పట్టించుకోని జిల్లా అధికారులు





**ఆళ్ళపల్లి. జూన్02. ప్రజాజ్యోతి** ఆళ్లపల్లి మండల పరిధిగల సుమారు 20 కిలోమీటర్ల దూరంలో గల బోడాయికుంట పంచాయతీ పేరుకే పంచాయతీ కానీ రోడ్డు మార్గం మాత్రం అధ్వానం. సోమవారం ఆదివాసి గ్రామమైన బోడయికుంట గ్రామస్తులంతా కలిసి సొంత ఖర్చు.కష్టంతో రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి రహదారి గుంతలలో గ్రావెల్స్ పోసి మరమ్మత్తు చేసుకొన్నామని. ఇప్పటికైనా జిల్లా మండల అధికారులు మా ఆవేదన గమనించి మా గ్రామానికి దీర్ఘకాలిక రహదారి నిర్మించాలని గ్రామస్తులు తెలిపారు.

# చిన్నారుల చిరుతిళ్లపై కమ్ముతున్న విషం

- భద్రాద్రి లో జోరుగా నకిలీ బ్రాండ్ పేరిట విక్రయాలు
- చిన్నారులే లక్ష్యంగా అక్రమార్కుల దందా
- రంగురంగుల కలర్ ప్యాకెట్లు రూ.5కే
- తనిఖీలు చేపట్టని ఆహార నియంత్రణ అధికారులు





**భద్రాచలం , జూన్ 2, ప్రజాజ్యోతి :** చిన్నారు ల చిరుతిళ్లపై కమ్మ తున్న విషం నిజమే అనిపిస్తుంది. 5 రూపాయల రంగురంగుల కలర్స్ ప్యాకెట్లలో కూరుకూరే, ఆలు చిప్స్, లేస్, బొంగులు, ఇతరత్రా చిరుతిళ్ల పేరిట చిన్నారుల చిరుతిళ్లపై విషం కమ్ముతుంది. చిన్నారులే లక్ష్యంగా అక్రమార్కుల దందా కొనసాగుతుంది. నకిలీ బ్రాండ్ల పేరిట జోరుగా విక్రయాలు కొనసాగుతున్నాయి. ఈ రంగురంగుల ప్యాకెట్ల చిరుతిళ్ల వల్ల చిన్నారులు అపెండెక్స్ బారిన పడుతున్నారు. ఇంత జరిగినప్పటికి ఆహార నియంత్రణ అధికారులు తనిఖీలు చేపట్టిన దాఖలాలు లేవు. నాణ్యత లేని ఆహార పదార్థాలను చిరుతిళ్లను అక్రమదారులు జోరుగా విక్రయిస్తున్నారు. ముఖ్యంగా చిన్నారులు తినే తిండ్లపై అసలు బ్రాండ్ లే కుండానే అందమైన ప్యాకింగ్లను రూపొందిస్తూ చిన్నారులు ఆక ర్షితులయ్యే విధంగా తయారు చేస్తున్నారు. ఆకట్టుకు నే బొమ్మలు రంగురంగుల ప్యాకింగ్లతో చిన్నారుల చిరుతిళ్లను విక్రయిస్తున్నారు. చిన్నారుల అల్లరిని మానిపించేందుకు తల్లిదండ్రులు ఏమి చేయలేక కొనివ్వడం తప్పడం లేకపోయింది. ప్రతి రోజు భద్రా చలం డివిజన్ లోని భద్రాచలం ,దుమ్ముగూడెం ,చర్ల మండలాలలో చిరుతిళ్లపై లక్షల రూపాయల దందా కొనసాగుతుంది. నకిలీ బ్రాండ్ల పేరిట చిరుతిళ్లపై వైద్యులు చిన్నారులను తినవద్దంటూ వైద్య సలహాలు ఇస్తున్న ఎక్కడ మాత్రం ప్రభావం కనిపించడం లేదు. ధనార్జనే ధ్యేయంగా అక్రమార్కులు దందా ను మూడు పువ్వులు, ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు. తక్కువ ధర పేరిట వ్యాపారాన్నిమార్కెట్లో ప్రారంభించి కోట్ల రూపాయలు సంపాదిస్తు న్నారు. చిరుతిళ్లపై భద్రాచలం డివిజన్ లో ఆహార నియంత్రణ అధికారులు కన్నెత్తి చూడకపోవడం ఒక వైపు తనిఖీలు చేప ట్టకపోవడంతో అధికారుల తీరుపై విమర్శలు తలెత్తుతున్నాయి.

### తక్కువ ధరలో ఆకర్ష ణీయమైన ప్యాకింగ్లు

మార్కెట్లో చాలా వరకు చిన్నారులకు సంబంధించిన తిను బండరా లు తక్కువ ధరకే లభిస్తాయి, చిన్న పిల్లలను ఆకర్షించే విధంగా రంగు రంగుల ప్యాకింగ్ లు చేపడుతున్నారు. ఒక్క రూపాయల నుండి 50రూపాయల వరకు రకరకాల సైజ్ లు, వివిధ రుచులు, ఫ్లేవర్లను చూసి ఖరీదైన వస్తువు మాదిరిగానే కనిపిస్తున్న వాటి ధర మాత్రం తక్కువనే. దీంతో చిన్నారులు వాటిని కొనేందుకు మారం చేస్తూ కొనేం త వరకు వి డిచి పెట్టలేని విధంగా ఆకర్షితులను చేస్తున్నారు. అంతేకాకుండా మార్కె ట్లో ఎక్కువగా క్రేజ్ ఉండే వాటి పేర్లను మాత్రమే చిరుతిళ్లకు మార్చ డంతో పిల్లలు మరింత ఆసక్తిని పెంచుకుంటున్నారు. ఇలాంటి చిన్నచి న్న వాటితోనే లక్షల రూపాయల దందా కొనసాగుతుంది.

### పిల్లల ఆరోగ్యంపై పట్టించుకోని ఆహార నియంత్రణ అధికారులు

ఇలాంటి రంగురంగుల ప్యాకెట్లలో ఉన్న రకరకాల చిరుతిళ్లను చిన్నా రులకు విక్రయించడంతో చిన్నా రులు ఆసుపత్రుల పాలవుతున్నారు. ముఖ్యం గా వీటి వల్ల చిన్నారులకు అపెండెక్స్ బారిన పడుతున్నారు. వైద్యులు ఎంత చెప్పిన తల్లిదండ్రులు సముదాయిం చిన పిల్లలకు మారం కు భయపడి కొనివ్వక తప్పని పరిస్థితి నెలకొంది. అధికారులు పట్టించు కోకపో వడంతోనే చిన్నారులు అనారోగ్యం కారణంగా ఆసుపత్రుల పాలవు తున్నారు. జోరుగా నకిలీ చిరుతిళ్ల విక్రయాలు కొనసాగుతున్న చిన్నారు లకు ప్రమాదం అని తెలిసిన ఆహార నియంత్రణ అధికారు లు పట్టించుకున్న దాఖలాలు లేవు. చిన్నారుల చిరు బండారాలపై ఎప్పటికప్పుడు ప ర్యవే క్షించాల్సిన అధికారులు నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. పర్యవే క్షించాల్సిన ఆహార నియంత్రణ అధికారులు ఎందుకు పట్టిం చుకోవడం లేదని విమర్శలు వెలువె త్తుతున్నాయి.

### నాసిరకం పదార్థాలు తింటే చిన్నారులకు ప్రమాదకరం


డాక్టర్ అజిత్ రెడ్డి
(యండి హోమియోపతి )



మార్కెట్లో నాసిరకం తినుబండారాలు చాలా వరకు లభిస్తున్నాయి. రంగురంగుల ప్యాకెట్లలో ఉండడంతో చిన్న పిల్లలు ఆకర్షితులై చిరుతిళ్లపై ఎక్కువగా మోజు చూపుతున్నారు. ఎక్కువకా లం నిల్వ ఉండి వివిధ రసాయనాలతో ప్రమాద కరంగా ఉన్న తినుబం డరాలను తింటూ పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారు. పిల్లలు తరుచు అపెండెక్స్ కు గురవుతు న్నారు. నాణ్యత లేని చిరు తిళ్ల పట్ల చిన్నారులు దూరంగా ఉండడం చాలా మంచిది.

## జెఈఈ అడ్వాన్సుడ్ పరీక్షల్లో మెరిసిన భద్రాచలం 'గిరిబిడ్డలు'

### పిల్లలను అభినందించిన ప్రిన్సిపాల్ పద్మావతి





**భద్రాచలం, జూన్ 2, ప్రజాజ్యోతి :** జేఈఈ అడ్వాన్సుడ్ పరీక్షా ఫలితాల్లో భద్రాచలం గిరిజన గురుకుల గిరి బిడ్డలు అద్వితీయమైన ప్రతిభ చాటి ఉన్నత ర్యాంకులు సాధించారు. కళాశాలలో ఎంపీసీ గ్రూప్ చదివిన భూక్య దివ్య ఎస్.టి ర్యాంక్ 1030,జరుపుల స్వాతి ఎస్.టి ర్యాంక్ 1852 సాధించినట్లు భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపల్ ఏ.పద్మావతి తెలిపారు. మరో ఐదుగురు విద్యార్థినీలకు బానోతు భవ్యశ్రీ 696, శ్యామల శ్రీవన్య 1333,గుగులోతు అక్షయ 2149,మాలోతు రీతిక 2159,బానోతు సౌజన్య 2699 ప్రిపరేటరీ ర్యాంకులు సాధించినట్లు వెల్లడించారు. గిరిజన గురుకుల ఉన్నతాధికారుల సూచనలు, భద్రాచలం ఐటీడీఏ పీవో బి. రాహుల్ ఐఏఎస్ నిరంతర పర్యవేక్షణ, గత ఆర్సిఓ కె. నాగార్జున రావు, ప్రస్తుత ఆర్సిఓ అరుణ కుమారి ప్రోత్సాహం, నిష్ణాతులైన అధ్యాపకుల తర్ఫీదు వలన పిల్లలు ఉన్నత స్థాయి ర్యాంకులు సాధించడానికి దోహద పడిందని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వ్యాఖ్యానించారు. అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పిల్లలను ఈ సందర్భంగా అభినందించారు.

## పోలీస్ మెడల్ అందుకున్న మండల వాసి



**టేకులపల్లి,జూన్02,ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా పోలీస్ శాఖలోని (పి ఎం జి ) పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంట్రీ మెడలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుమల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మీనుగు భాస్కరరావు మెడల్ను అందుకున్నారు. మీనుగు భాస్కర్ రావు ఒక మారుమూల గ్రామంలో నివసించి ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ఎంతో కష్టపడి పోలీస్ శాఖలో ఉద్యోగం పొంది ఆ ఉద్యోగంలో నీతి నిజాయితీలతో నిసులుకోవడం వలన అతని నిజాయితీని గుర్తించి పోలీస్ శాఖలోని అరుదైన పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంట్రీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేసింది.వచ్చిన అవార్డుకు స్వగ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## పేకాటరాయుళ్ల అరెస్టు



**టేకులపల్లి,జూన్02,ప్రజాజ్యోతి :** బోడు పోలీస్ స్టేషన్ పరిధిలోని కిష్టారం గ్రామ శివారులోని ఓ వ్యవసాయ క్షేత్రంలో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు బోడు ఎస్సై పి.శ్రీకాంత్ స్థావరాలపై దాడి చేసి 10 మంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకోని, వారినుంచి రూ 3750 వేల రూపాయలు, పది బైకులను సిజ్ చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు బూర్గంపహాడ్ ఉపాధ్యాయుడు మోహన్



**బూర్గంపహాడ్,జూన్ 2,ప్రజా జ్యోతి:** హైదరాబాద్ లో రాష్ట్ర స్థాయి విద్యా పరిశోధన శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల అభివృద్ధిలో వివిధ అభ్యసన పద్ధతులపై (బెస్ట్ ప్రాక్టీస్) నిర్వహించిన ఉత్తమ ప్రదర్శనకు భద్రాద్రి కొత్త గూడెం జిల్లా బూర్గంపాడు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొరం పల్లి బంజర్ ఉపాధ్యాయుడు తేజావత్ మోహన్ ఎంపిక అయ్యారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి నూతన అభ్యసన ప్రక్రియ ప్రదర్శనలకు సంబంధించి ఉత్తమ ప్రదర్శనగా ఎంపికై డా.మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం హైదరాబాద్ శిక్షణ కేంద్రం రాష్ట్రము లోని మండల విద్యాశాఖ అధికారుల శిక్షణ తరగతులందు ప్రదర్శించడం జరిగింది.ఈ సందర్భంగా బూర్గంపాడు మండలం నుండి ఎన్నికైన ఉపాధ్యాయుడు తేజావ త్ మోహన్ ను మండల విద్యాశాఖ అధికారి యదుసింహరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆదినారాయణ, ఉపాధ్యాయ బృందం ,ఎపిపిసి చైర్ పర్సన్ నాగమణి, గ్రామస్తులు అభినందించారు.

## ఐటీడీఏ ఏసీఎంవోగా రమేష్ బాధ్యతల స్వీకరణ



**భద్రాచలం, జూన్ 2, ప్రజాజ్యోతి :** భద్రాచలం ఐటీడీఏలో మానిటరింగ్ విభాగంలో ఏసీఎంవోగా రమేష్ సోమవారం నూతనంగా బాధ్యతలు చేపట్టారు. ఐటీడీఏ పీఎంఆర్సీ విభాగంలో ఏసీఎంవోగా విధులు నిర్వహించిన రమణయ్య పదవీవిరమణ చేయడంతో ఆయన స్థానంలో ఇంగ్లీష్ సబ్జెక్ట్ స్కూల్ అసిస్టెంట్ గా ఉప్పుసాకలో పనిచేస్తున్న రమేష్ ఐటీడీఏ పీవో రాహుల్ ఉత్తర్వుల మేరకు నూతనంగా పదవీబాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ 2011 డిసెంబర్ లో ఏహెచ్ఎస్ గొందిగూడెంలో ఎస్జీటీగా విధుల్లో చేరారని, 2024 ఆగస్టులో దుమ్ముగూడెం మండలం గౌరారం పాఠశాలలో పనిచేసి సెప్టెంబర్లో ఉప్పుసాకలో డిప్యూటేషన్పై విధులు నిర్వహిస్తూ 2025 జూన్ 1న ప్రాజెక్టు మానిటరింగ్ విభాగంలో ఏసీఎంవోగా జాయిన్ కావడం జరిగిందని తెలిపారు. రమేష్ కు కార్యాలయ ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు







**టేకులపల్లి,జూన్ 02,ప్రజాజ్యోతి :** మండలంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టేకులపల్లి తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఎల్ వీరభద్రం, ఎంపీడీవో కార్యాలయంలో ఇంచార్జ్ ఎంపీడీవో గణేష్ గాంధీ, కేవోసీలో పీవో గోవిందరావు, బేతంపూడి సొసైటీ కార్యాలయంలో చైర్మన్ లక్కినేని సురేందర్ రావులు , మండలంలోని 33/11 కెవి సబ్ స్టేషన్ లో ఏఈ హట్కర్ దేవా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ జూన్ 2/2014 న తెలంగాణ రాష్ట్రం అధికారికంగా ఏర్పడింది. ఇది తెలంగాణ ప్రజల సుదీర్ఘ పోరాటం ఆకాంక్షల ఫలితంగానే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంగా జరుపుకుంటారు. తెలంగాణ ప్రజలు దశాబ్దాల పాటు ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేశారు. ఈ పోరాటం చివరకు జూన్ 2, 2014న తెలంగాణ రాష్ట్రంగా ఆవిర్భవించడంతో తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరిన దినంగా భావిస్తారు. స్వతంత్ర గుర్తింపు, ఆత్మగౌరవంతో కూడిన ప్రత్యేక రాష్ట్రంగా మారడానికి జూన్ 2వతేదిని గుర్తు చేసుకుంటారు. రాష్ట్రవ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తారు. అమరుల స్థూపాలకు నివాళులు అర్పిస్తారు. వారిని గుర్తుచేసుకొని ఆ జ్ఞాపకాలు మదిలో పదిలంగా ఉంచుకుంటారు.

## రాష్ట్ర అవతరణ సంబరాల్లో సత్తా చాటిన బొమ్మనపల్లి విద్యార్థులు

- **విద్యార్థులకు ప్రశంసలు కురిపించిన మంత్రి తుమ్మల**

మొదటి పేజీ తరువాయి...

**టేకులపల్లి,జూన్02,ప్రజాజ్యోతి:** కార్యక్రమం అందర్నీ ఆకట్టుకుంది.ఈ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే కూననేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పి రోహిత్ రాజు,జిల్లా విద్యాశాఖ అధికారులను ముఖ్య అతిథులుగా పాల్గొని సంస్కృతి కార్యక్రమాన్ని శ్రద్ధగా వీక్షించారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులను వారు అభినందించారు. రిటైరయ్యాక కూడా వేసవి సెలవు రోజుల్లో విద్యార్థులను సన్నద్ధం చేసి ఈ ప్రదర్శన ద్వారా విద్యార్థుల్లో దాగి వున్న కళా నైపుణ్యం ను చాటి చెప్పడం లో పి ఎస్ హెచ్ ఎం, ఏం.జ్యోతి రాణి కీలక పాత్ర పోషించారు. మంత్రి తుమ్మల ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతూ వెరీగుడ్ ఫెర్ఫార్మెన్స్ అనీ కితాబు ఇచ్చారు. ఈ ప్రదర్శన తర్వాత విద్యార్థులకు, టీచర్లకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతులమీదుగా ప్రశంస పత్రాలు, మెమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పి ఎస్ హెచ్ ఎం స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగం ఫ్లాక్ లీడర్ ఏం.జ్యోతి రాణి,ఇన్చార్జి హెచ్ఎం జర్పులపద్మ ,నీరజా శారోన్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

- **మండల వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల్లో జెండావిష్కరణలు**
- **తాహసిల్దార్ రాఘవరెడ్డి, ఎస్ఐ సోమేశ్వర్**



**ఆళ్ళపల్లి. జూన్02. ప్రజాజ్యోతి** మండల వ్యాప్తంగా పలు ప్రభుత్వ కార్యాలయాలు, రాజకీయ పార్టీల గద్దెల వద్ద, తెలంగాణ రాష్ట్ర అవతరణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.11 ఏళ్లుగా విరామంగా రాష్ట్ర ప్రజల పాలన వీరాజిల్లుతూ 12వ ఏట ఆవిర్భావ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. తొలుత పోలీస్ స్టేషన్లో ఎస్ఐ సోమేశ్వర్, తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో రాఘవరెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ధీరావత్ శ్రీను, స్థానిక ప్రభుత్వ వైద్యశాల్లో డాక్టర్ రేవంత్, సెర్ప్ ఆఫీసులో రామ్ కుమార్, మండల గ్రామ పంచాయతీలో సెక్రటరీ శిరీష, రైతు వేదికలో ఏవో అనిల్ కుమార్, విద్యుత్ ఏఈ జగదీష్, లైన్మెన్ జగన్, పశువైద్య కేంద్రంలో వివేక్, భగత్ సింగ్ సెంటర్లోని మాజీ వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య,కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నరెడ్ల వెంకన్న, రామ నరసయ్య, మహాత్మాగాంధీలో గౌరిశెట్టి నాగభూషణరావు, బీఆర్ఎస్ బస్టాండ్ కూడలి అంబేద్కర్ నగర్లో బాబా, ఆదామ్, హైస్కూల్ ఎంఈఓ కొమరం శాంతారావు, ఫారెస్ట్ రేంజీలో కిరణ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నరసింహారావు,జెడ్పిటిసి హనుమంతరావులు జెండావిష్కరణలు చేశారు. అనంతరం తాసిల్దార్ రాఘవరెడ్డి, ఎస్ఐ సోమేశ్వర్ పాల్గొని మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం11 ఏళ్లుగా సుభిక్షంగా ప్రజలకు సుపరిపాలన అందించిన ఘనత ప్రభుత్వాలకు దక్కిందని కొనియాడారు. మండలవ్యాప్తంగా 12వ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను వైభవోపేతంగా జెండా ఆవిష్కరణలతో అడుగుపెట్టడం శుభ పరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో ప్రసాద్ రావు, వ్యాపారులు గౌరిశెట్టి శ్రీనివాస్, ఆబ్బు నాగేశ్వరరావు, అనుమోల వెంకటేశ్వరరావు, తాళ్లపల్లి రామ్మూర్తి, బూరుగడ్డ రాములు, అనుమోల వెంకటేశ్వరరావు, (మర్కోడు), నరెడ్ల వెంకన్న, శ్రీనివాసరావు, నువ్వుల నరసింహారావు, వాసం శ్రీకాంత్, మహమ్మద్ అతాహర్, శ్రీనాథ్, తాళ్లపల్లి వెంకన్న, కొమరం వెంకన్న, ఆర్ఐ సోయం రామయ్య, సీనియర్ అసిస్టెంట్ ఎర్రయ్య, బుర్ర వెంకన్న, తులం ముత్తిలింగం, ఎస్సీసెల్ శ్రీనివాసరావు, మోకాళ్ళశేఖర్, సాంబశివరావు, ఆఫీస్, ఆరిఫ్, బాబా, రాంబాబు, టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు జొగా రాంబాబు, సుధాకర్, ఈజీఎస్ భద్రం, శంకర్, ఏపీవో రఘునాథ్, పోలీస్ సిబ్బంది ఏండ్రాది శ్రీనివాసరావు, కుంట సహదేవ్, అన్ని పంచాయతీల కార్యదర్శిలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆడపడుచులను ప్రోత్సహించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి...)

ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కాకుండా ప్రజాపాలన ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లను నాణ్యతతో పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 3500 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని స్పష్టం చేశారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్మించిన ఇండ్లు నాణ్యత లేకుండానే ఉన్నాయన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదలు ఇబ్బందులు పడవద్దనేదే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే తన పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేస్తానని గొప్పలు చెప్పి కెసిఆర్ మాట తప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆడపడుచులు ఆర్థికంగా బలోపేతం కావడమే తమ ప్రభుత్వ ఆకాంక్ష అని స్పష్టం చేశారు. క్వాలిటీ సీడ్స్ తో రైతులకు విత్తన ఉత్పత్తి కోసం విత్తనాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. 29 మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ. 3 కోట్ల రుణ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా రూ. 11. 19 లక్షల స్త్రీ నిధి రుణం, 225 స్వయం సహాయ సంఘాలకు రూ. 7,70,992 వడ్డీ లేని రుణాలను అందజేశామన్నారు.

### అన్ని రంగాల్లో మహిళలకు ప్రాధాన్యత: జిల్లా కలెక్టర్

రాష్ట్రంలోని మహిళలకు అన్ని రంగాల్లో రాణించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వీ. పాటిల్ అన్నారు. దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం ఉండాలనేదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వం ఇప్పటికే రూ. 500లకే గ్యాస్, ఉచిత ప్రయాణం, రేషన్ దుకాణాల్లో దొడ్డు బియ్యానికి బదులుగా సన్న బియ్యం అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎస్హెచ్ సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. ఇల్లందు నియోజకవర్గంలో ఇప్పటికే పుట్టగొడుగులు, సానిటరీ నాప్కిన్స్ పరిశ్రమలు ఏర్పాటు చేయడం జరిగిందని, మరింతగా పారిశ్రామికంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. సోలార్ ప్యానల్స్ ద్వారా రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. త్వరలోనే ప్రభుత్వం రైతు భరోసా పథకం అమలు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లు ఫీల్డ్ లో ఎప్పటికప్పుడు తిరుగుతూ ఉండాలని సూచించారని పేర్కొన్నారు. విద్యాశాఖలో మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి స్థల సేకరణ చేసి త్వరలోనే నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. అదేవిధంగా ప్రజల సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడం జరుగుతుందని పేర్కొన్నారు. టేకులపల్లి మండలంలో మహిళల అభ్యర్థన మేరకు ఉపాధి హామీ ప్రత్యేక పథకం కోసం ఎమ్మెల్యే సహకారంతో జిల్లా ఇంచార్జ్ మంత్రి ద్వారా ఆమోదంతో పలుగు, పారలను పంపిణి చేశమన్నారు. ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, కామేపల్లి, టేకులపల్లి, గార్ల, బయ్యారం డిసిసిబి డైరెక్టర్లు, ఇల్లందు తహసీల్దార్ కోట రవికుమార్, యంపిడిఓ దన్ సింగ్, వ్యవసాయ శాఖ అధికారి సతీష్, టేకులపల్లి, గార్ల, బయ్యారం, కామేపల్లి మండలాల అధికారులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి, మండల రాము, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుదీర్ఘ పోరాటాలు.. అమరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం

(మొదటి పేజీ తరువాయి...)

గ్రామాల ప్రజలు, ఆశ్రమ పాఠశాల, గురుకులల్లో చదువుతున్న విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక వసతుల గురించి పీవో వివరించారు. ఐటీడీఏ ద్వారా గిరిజనులతో పాటు అన్నివర్గాల వారికి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్రాజ్, డీడీ మణెమ్మ, ఆర్సీవో గురుకులం అరుణకుమారి, ఎస్వీ భాస్కరన్, హెచ్ఎస్ఈసీ ఉదయ్ కుమార్ , డీటీఆర్వో ఎఫ్ ఆర్ లక్ష్మి నారాయణ, ఏవో సున్నం రాంబాబు, డీటీఎల్ఆర్ మణిధర్, ఏసీఎంవో రమేష్, ఏటీడీవో అశోకుమార్, జీసీడీవో అలివేలు మంగాతాయారు, యూనిట్ అధికారులు, సిబ్బంది, నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

### భద్రాద్రిలో ఆవిర్భావ వేడుకలు...

భద్రాచలంలో ఎంవీఐ కార్యాలయంలో ఎంవీఐ సంగం వెంకటపుల్లయ్య, కోర్టు ఆవరణలో జడ్జి శివనాయక్, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో దామోదరరావు, ఎంపీడీవో కార్యాలయంలో, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జగదీశ్వరప్రసాద్, ట్రాన్స్కో కార్యాలయంలో డీఈ జీవన్కుమార్, ఏఎస్పీ కార్యాలయంలో ఏఎస్పీ విక్రాంత్సింగ్ పాటిల్, పోలీస్ స్టేషన్లో సీఐ నాగరాజు, తెలంగాణ ఆల్పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో బందు వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యాలయంలో ఈవో శ్రీనివాసరావులతో పాటు అన్ని ప్రభుత్వ, ప్రయివేటు కళాశాలలు, పాఠశాలల్లో తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

